క్లుప్తంగా

కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో.. టమాట 15, పచ్చిమిర్చి 40, బెండ 45, కాకర 50, దొండ 30, దోస 50, ఆలు 25, చామ 80, కీర 30, బీర 50, వంకాయ 30, గోకర 50, బీన్స్ 70, బీట్‌రూట్ 30, క్యాప్సికమ్ 60, క్యాబేజీ 20, క్యారెట్ 30, చిక్కుడు 65, ఉల్లి 100 (5 కేజీలు), ములక్కాయలు (3) 10, క్యాలీఫ్లవర్ (1) 30, సొరకాయ (కేజీ) 20, అల్లం 140, వెల్లుల్లి 100.

18 మందికి కరోనా పరీక్షలు

రాయదుర్గం: కొండాపూర్‌లోని జిల్లాస్థాయి ఆస్పత్రిలో కరోనా పరీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం 18 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా అందరికీ నెగటివ్ వచ్చింది. ఇద్దరికి ఆర్‌టీపీసీఆర్, 16 మందికి ర్యాపిడ్ యాంటీజెన్ టెస్టులు నిర్వహించారు.

ఒకరికి కరోనా

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. మంగళవారం 15 మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా అందులో ఒకరికి పాజిటివ్ వచ్చినట్లు టెస్టుల నిర్వాహకుడు మనోహర్ తెలిపారు. అదేవిధంగా ఆర్టీపీసీఆర్ టెస్టులు 16 మందికి చేసినట్లు పేర్కొన్నారు.

ఎరుకల సంఘం నూతన కమిటీ ఎన్నిక



మియాపూర్: చందానగర్‌లోని గంగారంలో తెలంగాణప్రదేశ్ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో గంగారం ఎరుకల సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గంగారం ఎరుకల సంఘం కమిటీ అధ్యక్షులుగా దాసరి నర్సింహ, చీఫ్ అడ్వైజర్‌గా కావడి ముత్యాలు, దాసరి శంకర్, దాసరి నాగమణి, వైస్ ప్రెసిడెంట్‌గా దాసరి శ్రీనివాస్, బెల్లంకొండ నర్సింహ్మా, జనరల్ సెక్రటరీగా అశోక్, సెక్రటరీగా బి.యాదగిరి, జాయింట్ సెక్రటరీగా బి. శ్రీనివాస్, సురేష్, ఆర్గనైజర్ సెక్రటరీగా దాసరి వెంకటేష్, బాలకృష్ణ, ట్రెజరర్‌గా సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా దాసరి సక్కుబాయి, రమేష్‌లను నియమించినట్టు సభ్యులు తెలిపారు.

నూతన కార్యవర్గం

శేరిలింగంపల్లి: ఆదర్శనగర్ కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం తెలిపారు. కాలనీ అధ్యక్షులుగా ఎం.మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎ.శ్రీనివాస్‌గౌడ్, అడ్వైజర్స్‌గా టి.రామస్వామియాదవ్, సి.సోందాస్, యువీ.రమణమూర్తి, ఉపాధ్యక్షులుగా జీవీ రావు, జాయింట్ సెక్రటరీలుగా మోహన్‌రావు, కె.బాలన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి.లక్ష్మీనాయుడు, కోశాధికారిగా డి.సిద్దేశ్వర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా బినీ వర్గీస్, జి.నాగేశ్వర్‌రావు, ప్రసాద్, శివరామకృష్ణ, కె.శ్రీనివాసరావు, విజయేందర్‌రెడ్డి, మహేష్, బాపిరాజు, ఎంఆర్‌కె మూర్తి, వీవీఎ వర ప్రసాద్, రజినీకాంత్‌లను ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ కాలనీవాసుల సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్ కాలనీలో తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్లేపల్లి లలితసోమిరెడ్డి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్‌లు లచ్చిరాం నాయక్, బాలజీ, శ్రీశైలం, రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్పనగేష్, తెల్లాపూర్ మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ మల్లారెడ్డి, నాయకులు శ్రీపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

భానూర్‌లో బీరప్ప స్వామి జాతర

పటాన్‌చెరు టౌన్: భానూర్ గ్రామంలో శ్రీ బీరప్ప స్వామి కామరాతి కల్యాణ మహోత్సవానికి పటాన్‌చెరు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ సోమవారం రాత్రి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మండల అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, యాదగిరి, నరేందర్, అంజిరెడ్డి, గోపాల్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ చౌరస్తాలో శివాజీ, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, అంబేడ్కర్ విగ్రహాల ఏర్పాటుకు మంగళవారం భూమి పూజ చేశారు. కౌన్సిలర్లు కొల్లూరి భరత్, శ్రీశైలం యాదవ్, నాగరాజు, తెల్లాపూర్ సొసైటీ చైర్మన్ మల్లేపల్లి బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ కుమార్‌గౌడ్, రాజిరెడ్డి, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

బెట్టింగ్.. బెట్టింగ్

ఐపీఎల్ క్రికెట్ సీజన్ వేళ యువతకు గాలం

- జీరంగూడలో బెట్టింగ్ నిర్వాహకుడి అరెస్టు
- రూ.7,40,000 స్వాధీనం.. కేసు నమోదు

పటాన్‌చెరుటౌన్: మెట్రోపాలిటన్ నగరాలకే పరిమితమైన ఆన్‌లైన్ బెట్టింగ్ ఇప్పుడు గల్లీగల్లీకి పాకింది. పట్టణ, గ్రామీణ యువత ఆ మోజులో పడి జేబులు గుల్ల చేసుకుంటున్నారు. ఐపీఎల్ క్రికెట్ సీజన్ వేళ మళ్లీ బెట్టింగ్ ఊపందుకుంది. కొందరు యువత ఇంట్లో తల్లిదండ్రులకు తెలియకుండా అప్పులు చేస్తూ వాటికి వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారు. మరి కొంతమంది బుకీలుగా మారి బెట్టింగ్‌లను ప్రోత్సహిస్తున్నారు. ఆన్‌లైన్ వేదికగా పదుల సంఖ్యలో కొత్తకొత్త యాప్‌లు పుట్టుకొస్తున్నాయి.సెల్‌ఫోన్‌లో యాప్ ఇన్‌స్టాల్ చేసుకొని బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై పోలీసులు గట్టి నిఘా ఉంచారు.

- పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో ఆన్‌లైన్ వేదికగా బెట్టింగ్‌లు జోరుగా సాగుతున్నాయి.
- పటాన్‌చెరు, అమీన్‌పూర్ పరిధిలో కొందరు యువకులు బెట్టింగ్‌లకు పాల్పడుతూ తమ వాహనాలు, సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్ అమ్ముకుంటున్నారు.
- అమీన్‌పూర్ పరిధిలోని బీరంగూడలో మార్చి మూడో తేదీన జగదీష్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడన్న సమాచారం పోలీసులకు అందింది. వెంటనే వారు దాడులు నిర్వహించి 7 లక్షల నలభై వేల నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని అరెస్టు చేశారు.



బెట్టింగ్‌లో పట్టుబడిన నగదు వివరాలు వెల్లడిస్తున్న అమీన్‌పూర్ సీఐ శ్రీనివాసులురెడ్డి (ఫైల్)

ఐపీఎల్ బెట్టింగ్ ఇలా...

ఐపీఎల్ క్రికెట్ సీజన్ మొదలుకావడంతో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లోనూ బెట్టింగ్‌లు మొదలయ్యాయి. కొంతమంది యువకులు ఒక సమూహంగా మారి బెట్టింగ్‌లకు తెగబడుతున్నారు. టాస్, బంతి బంతికి, ఓవర్‌కి ఒకసారి, బ్యాట్‌మెన్స్, బౌలర్‌ను బట్టి బెట్టింగ్ పెడుతున్నారు. ఆన్‌లైన్‌లో పలు ప్రత్యేక సమాచార యాప్‌ల సాయంతో ఏ జట్టు గెలుపొందుతుంది...ఆ సమాచారాన్ని బట్టి యువత ఆ జట్టుపై, ప్లేయర్లపై బెట్టింగ్‌లు కాస్తున్నారు. ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లు మే నెల చివరి వరకు కొనసాగనున్న నేపథ్యంలో అప్పటి వరకు ఐపీఎల్ బెట్టింగ్‌లు కొనసాగే అవకాశం ఉంది.

బెట్టింగ్‌లకు పాల్పడితే కేసులే..



ఆన్‌లైన్‌లో బెట్టింగ్‌లకు పాల్పడినా, బుకీలుగా మారి ప్రోత్సహిస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తాం. గ్రామాల్లో, పట్టణాల్లో ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలి. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. యువత చెడు వ్యసనాల జోలికిపోకుండా భవిష్యత్‌పై దృష్టి సారించాలి.

– పటాన్‌చెరు డీఎస్పీ భీంరెడ్డి

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



హఫీజ్‌పేట్ సాయినగర్‌లో దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

రాయదుర్గం: మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్‌లోని సాయినగర్ మజీద్‌ఏ ఇబ్రహీం మసీదులో మంగళవారం దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల కోసం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు గౌతమ్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, అక్తార్ హేమంత్, మన్సూర్,అజర్, అజీమ్, జబ్బార్‌తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

రంజాన్‌మాసం ఎంతో పవిత్రమైందని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని హఫీజ్‌పేట్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు అక్తర్ ఆధ్వర్యంలో 'దావత్–ఏ–ఇఫ్తార్' కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్లు నార్నె శ్రీనివాసరావు, హమీద్ పటేల్, ఉప్పలపాటి శ్రీకాంత్, మాజీ కార్పొరేటర్లు అశోక్‌గౌడ్, రవిముదిరాజ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణగౌడ్, నాయకులు గణేష్‌ముదిరాజ్, రాజుయాదవ్, శ్రీనివాస్‌యాదవ్, లక్ష్మారెడ్డి, ప్రసాద్, కరుణాకర్‌గౌడ్, సంగారెడ్డి, పద్మారావు ,జబ్బార్ పాల్గొన్నారు.

నైపుణ్యం ఉన్న వారికి గుర్తింపు



స్కిల్ డెవలప్‌మెంట్‌లో పాల్గొన్న కమాండెంట్ మురళీకృష్ణ, జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రామ్మోహన్

కొండాపూర్ బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ

రాయదుర్గం: నైపుణ్యం ఉన్నవారికి మంచి గుర్తింపు ఉంటుందని కొండాపూర్ 8వ బెటాలియన్ కమాండెంట్ మురళీకృష్ణ అన్నారు. మంగళవారం బెటాలియన్‌లో విమెన్ ఎంపవర్‌మెంట్‌లో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ఆయన జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ రామ్మోహన్‌తో కలిసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా వారికి కూడా శిక్షణ ఇవ్వడం ద్వారా తమ కాళ్లపై తాము నిలబడడమే కాకుండా కుటుంబాన్ని పోషించే స్థాయికి ఎదగాలని సూచించారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, మగ్గం, బ్యూటీషియన్ కోర్సులపై మూడు నెలల శిక్షణా కార్యక్రమంలో 40 మంది బెటాలియన్ మహిళా కుటుంబసభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ అదనపు కమాండెంట్ టీటీఎస్‌సింగ్, బెటాలియన్ అధికారులు, శిక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం

ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

రాయదుర్గం: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి డివిజన్‌లోని మసీదుబండ ప్రభుపాద లేఅవుట్ కాలనీలో వరదనీటి కాలువ నిర్మాణ పనులను ఆయన జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేపట్టే ప్రతిపనిలో నాణ్యతకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. కాలనీలు, బస్తీలలో ఎన్నో ఏళ్ళుగా నెలకొన్న మురుగు సమస్య శాశ్వత పరిష్కారం అయ్యేలా పనులు చేపడుతున్నామన్నారు. నియోజకవర్గంలో పలుచోట్ల నాలాల విస్తరణ, వరదనీటి కాలువల నిర్మాణం చేపడుతున్నారని, వేసవి చివరి నాటికి పూర్తి చేయాలని అధికారులకు సూచించామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఈఈ శ్రీనివాస్, ఏఈ సునీల్, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, ఇబ్రహీమ్, కాలనీవాసులు వేణు, సుధాకర్, రామేశ్వరరావు, శ్రీకాంత్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే అక్రమాలు'

పటాన్‌చెరు: అమీన్‌పూర్‌లో అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములు, చెరువు భూములను కబ్జా చేస్తున్నారని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం అమీన్‌పూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ సర్వే నంబర్ 1016లో వెంచర్ వేశారని, దానికి రోడ్డు కూడా లేదన్నారు. ఎకరం పదిహేను గుంటల వెంచర్‌కు దాని చుట్టూ ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రోడ్డు వేశారని, దాని విలువ రూ.20 కోట్లకు పైగా ఉంటుందన్నారు. అమీన్‌పూర్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఓ సంస్థ 12 ఎకరాల భూమిని చెరపట్టిందన్నారు. ఎకరా విలువ రూ.20 కోట్లకు పైగా ఉన్న ఈ ప్రాంతంలో 12 ఎకరాల కబ్జా స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతోనే జరిగిందని ఆరోపించారు. అమీన్‌పూర్ పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, వెంచర్లను ప్రోత్సహిస్తున్న కమిషనర్‌ను జైలుకు పంపించడం ఖాయమన్నారు. బీరంగూడ మార్కెట్‌లో జరుగుతున్న నిర్మాణాలను ఆపాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. 59 జీఓ కింద దరఖాస్తు చేసిన లబ్ధిదారులకు అధికారులు తప్పుడు లెక్కలు వేసి డబ్బులు ప్రభుత్వానికి కట్టాలని వేధిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమాల్లో కౌన్సిలర్లు కాట సుధారాణి, మున్నా, నాయకులు భాస్కర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌తో మాట్లాడుతున్న కాట శ్రీనివాస్‌గౌడ్

స్వచ్ఛ సర్వేక్షణ్‌ను విజయవంతం చేయాలి

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేయాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అధికారులు, ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 అమలుపై మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు, జీహెచ్‌ఎంసీ, విద్యుత్, పోలీస్, హెచ్‌ఎండబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీ పరిధిలోని పటాన్‌చెరు, రామచంద్రాపురం, భారతీ నగర్ డివిజన్ల పరిధిలోని ప్రతి కాలనీలో స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించడం, బహిరంగంగా వ్యర్థాలు పారవేయకుండా చూడటం, చెత్త వేసే ప్రదేశాలను గుర్తించడం, మురుగునీటి కాల్వలు, నాలాల చుట్టూ ఫెన్సింగ్, స్వచ్ఛ వార్డులు గుర్తించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. స్వచ్ఛతలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే కాలనీలకు అవార్డులు అందించాలని కోరారు. వైద్యశాఖ అధికారులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి మూడు డివిజన్లను ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్‌యాదవ్, సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్ప నగేశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు



రాయదుర్గం: మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని భారతీయ జనతా యువమోర్చా తెలంగాణ రాష్ట్ర కోశాధికారి రఘునాథ్‌యాదవ్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘకాలంపాటు కాంగ్రెస్‌పార్టీలో ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డి ఇటీవల బీజేపీలో చేరిన సందర్భంగా ఆయనను కలిసి నట్లు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్‌ఐ ఆంజనేయులు

పటాన్‌చెరు టౌన్: ఆటోడ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పటాన్‌చెరు ట్రాఫిక్ ఎస్‌ఐ ఆంజనేయులు అన్నారు. మంగళవారం పటాన్‌చెరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఆటోడ్రైవర్లకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ ఆంజనేయులు మాట్లాడుతూ...ఆటో డ్రైవర్లు సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయొద్దన్నారు. ఇష్టారాజ్యంగా రోడ్లపై వాహనాలు పార్కు చేయొద్దని సూచించారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

పటాన్‌చెరు: వేసవిలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గండిగూడెం గ్రామంలో పీఎంఆర్ యువసేన ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు సామాజిక సేవ అలవర్చుకోవాలన్నారు. పీఎంఆర్ యువసేన సేవల్ని ఆయన కొనియాడారు. అమీన్‌పూర్ ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కార్పొరేటర్ మంజులరఘునాథ్‌రెడ్డి



శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ మంజులరఘునాథ్‌రెడ్డి

మియాపూర్: చందానగర్‌లోని వేమనరెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని కార్పొరేటర్ మంజులరఘునాథ్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరంలో వైద్య పరీక్షలతో బాటు అవసరమైన వారికి కళ్ల అద్దాలు, శస్త్ర చికిత్సలు చేయించడం జరుగుతుందని తెలిపారు. చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

గడపగడపకూ బీజేపీ

శేరిలింగంపల్లి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించేందుకే గడపగడపకూ బీజేపీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు రవికుమార్‌యాదవ్ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ లక్ష్మీవిహార్, నల్లగండ్ల హుడా కాలనీ, నవోదయకాలనీలో డివిజన్ బీజేపీ నాయకులతో కలిసి వారు పాల్గొన్నారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ బీజేపీ కరపత్రాలు పంపిణీ చేస్తూ కేంద్రం అమలు చేస్తూ రాష్ట్రంలో అధికారంలో వస్తే చేసే పనులను వారు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడంతోపాటు శేరిలింగంపల్లి మొదటిసారి కాషాయజెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రజల్లో వస్తున్న స్పందన చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీ గెలుపు సాధ్యమనిపిస్తుందన్నారు.

డిఫెన్స్‌కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి

డిఫెన్స్‌కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు రవికుమార్‌యాదవ్ స్థానికులకు హామీ ఇచ్చారు. డివిజన్‌లోని డిఫెన్స్‌కాలనీలో వారు మంగళవారం ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రతి కాలనీ, బస్తీలో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తామన్నారు. డిఫెన్స్‌కాలనీలో సీసీరోడ్లు, మంచినీరు, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు.



డిఫెన్స్ కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, నాయకులు రవికుమార్‌యాదవ్

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'కాలనీ కాంటాక్ట్'

జోనల్ కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్ష

గచ్చిబౌలి: కాలనీల్లో సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాలనీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. దీనిని కాలనీ, బస్తీ, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంగళవారం జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ జోనల్ కార్యాలయంలో కాలనీ కాంటాక్ట్ కార్యక్రమంపై జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ పలు సమస్యలను పరిష్కరించడానికే జీహెచ్‌ఎంసీ, వివిధ ప్రభుత్వ అధికారులతో కలిసి ప్రత్యక్షంగా వెళ్లి సమస్యలు తెలుసుకోవాలనే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తామన్నారు. కాలనీ, అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు, రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్లు, ప్రజాప్రతినిధులు, సంఘసేవకులు ప్రతి ఒక్కరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాలనీల్లో పారిశుధ్య నిర్వహణపై అలసత్వం ప్రదర్శించరాదని, రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి, ఫుట్‌పాత్, పార్కులు, వీధిదీపాలు తడిపొడి చెత్త నిర్వహణ, దోమల, కుక్కల బెడద, రక్షణ చర్యలు, మహిళా సంరక్షణ, జ్వరం, ఆరోగ్య సమస్యలు, ట్రాఫిక్, పోలీస్ డయల్ 100, సైబర్ క్రైమ్, ఈవ్‌టీజింగ్, విద్యుత్ లైన్లు వంటి సమస్యలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వెస్ట్‌జోన్ జోనల్ కమిషనర్ శంకరయ్య, డీసీలు వెంకన్న, సుధాంష్, కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, హమీద్ పటేల్, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజులారెడ్డి, జీహెచ్‌ఎంసీ అధికారులు ఈఈ శ్రీనివాస్, ఈఈ శ్రీకాంతిని, ఏఎంఓహెచ్ నగేష్‌నాయక్, కార్తీక్‌తోపాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగిద్దాం

శేరిలింగంపల్లి: ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం భెల్ ఎంఐజీ కాలనీలోని ఎస్‌ఓఎస్ అనాథ శరణాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ఫ్రూట్స్, బిస్కట్స్ అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామియాదవ్ మాట్లాడుతూ అణగారిన బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో జ్యోతి వెలిగించిన గొప్ప ఆధునిక నవ భారత వైతాళికుడు జ్యోతిరావుపూలే అని కొనియాడారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు వికాస్, అసోసియేషన్ సభ్యులు జనార్దన్, రఘునాథరావు, శివరామకృష్ణ, బాలన్న, సంధ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్: మియాపూర్‌లోని ఎంఏనగర్‌లో బహుజన్ లెఫ్ట్ ఫ్రంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఎల్‌ఎఫ్ నాయకులు పల్లె మురళీ, ఇస్లావత్ దశరథ్ నాయక్, మహిళ నాయకురాలు సుల్తానా బేగం, శివాణీ, అనిత, పుష్పలత, రజిత, రజియాబేగం, అమీనాబేగం, చైతన్య, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరులో..

పటాన్‌చెరు: మహాత్మ జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్తని, ఆయన ఆలోచనలు, ఆశయాలను ప్రతీ ఒక్కరు కొనసాగించాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పూలే చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్లు మెట్టుకుమార్ యాదవ్, పుష్ప నగేశ్ పాల్గొన్నారు.



హెచ్‌సీయూలో.. వీసీ బీజేరావు,ప్రొఫెసర్లు, ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు

పటాన్‌చెరు టౌన్‌లో..

బలహీన వర్గాల్లో ఆత్మస్థైర్యం కల్పించి వారి హక్కుల కోసం పోరాడి, సాధికారతకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఇస్నాపూర్‌లోని తన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైండ్లకుమార్ తదితరులు పాల్గొన్నారు.



అనాథ శరణాలయంలో నివాళులర్పిస్తున్న కన్వీనర్ రామస్వామియాదవ్ తదితరులు



ఎంఏనగర్ పార్టీ కార్యాలయంలో .. బీఎల్‌ఎఫ్ నాయకుల నివాళి



నివాళులర్పిస్తున్న శ్రీకాంత్ గౌడ్